## సేంద్రియ వ్యవసాయ, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 02 | నవంబరు, 2025 | పేజీలు :08

# కాళేశ్వరం క్షేత్రంలో కార్తీక శోభ





### ఆలయంలో కార్తీక భక్తుల సందడి

### తీరం వద్ద వైభవంగా గోదావరి పంచ రత్న హారతి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో కార్తీకమాసం సందర్భంగా శనివారం భక్తుల తాకిడి పెరిగి సందడిగా మారింది. తెలంగాణ ప్రాంతాల నుండే కాకుండా సరిహద్దు మహారాష్ట్ర,ఛత్తీస్ గడ్ ప్రాంతాల నుండి ఉదయం నుండే భారీగా తరలి వచ్చిన భక్తులతో క్షేత్రంలో కార్తీక శోభ నెలకొంది. త్రివేణి సంగమ తీరం వద్ద కార్తీక పుణ్యస్నానాలతో భక్త సందోహంగా మారింది. తీరంలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు గోదావరి నదిలో కార్తీక దీపాలు వదిలి, ఇసుకతో ఏర్పాటు చేసిన సైకత లింగాలకు పూజలు నిర్వహించారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు, నవగ్రహ, కాలసర్పదోష పూజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఆలయ ప్రాంగణంలోని ఉసిరి, తులసి చెట్ల వద్ద 365, లక్షవత్తులతో దీపాలు వెలిగించి కార్తీక దామోదరునికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కాగా లడ్డూ,పులిహోర ప్రసాదాలపై ఆలయానికి రూ.3.30 లక్షల ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ మహేష్ తెలిపారు.

**వైభవంగా గోదావరి పంచ రత్న హారతి**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం వద్ద గోదావరి పంచరత్న హారతి కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శనివారం దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ అర్చక బృందం గోదావరి హారతి కన్నుల పండువగా నిర్వహించారు. కార్తీక శుద్ధ ఏకాదశి నుండి కార్తీకపౌర్ణమి వరకు ఐదు రోజుల పాటు కొనసాగే గోదావరి నదీమాతల్లికి పంచరత్న హారతి కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా మారింది. పంచరత్న కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం ప్రదోష కాల సమయంలో ఆలయం నుండి మంగళ వాయిద్యాల నడుమ భక్తులతో కలసి తీరం వద్దకు చేరుకున్న ఆలయ అర్చక బృందం వేద మంత్రోచ్చారణాల మధ్య గోదారమ్మకు సారె, చీరె, పసుపు, కుంకుమ, పూలు, పుష్పాలు సమర్పిచి ప్రత్యేక పూజలతో గోదారమ్మకు పంచరత్న హారతులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం వేళల్లో పవిత్రమైన గోదావరి జలాలను కళాశాలలో వెంట తీసుకొచ్చి ఆ జలాలతో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శ



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వరద ప్రవాహానికి దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించి, పంటలను నష్టపోయిన రైతులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు.ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే తో తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి సమాచారం లేకుండా, ముందస్తు చర్యలు తీసుకోకుండా ఒకేసారి ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి 8గేట్లు ఎత్తడం వల్లే ఆస్తి నష్టం, పంట నష్టం జరిగిందని తెలిపారు. వరద ప్రవాహం వచ్చిన తీరును, వరదలో కొట్టుకుపోయిన పంటలను ఎమ్మెల్యే క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిజర్వాయర్ గేట్లు ఎత్తడం వల్ల భారీగా వరదనీరు వచ్చి తీవ్రంగా నష్టపోయిన రైతులను ఓదార్చి భరోసా కల్పించారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టపోయిన రైతుల వివరాలను, పశు సంవర్ధకశాఖ అధికారులు పశువులను కోల్పోయిన రైతుల వివరాలను వెంటనే సేకరించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. నీటి విడుదల పై విచారణ జరిపించి బాధ్యుల పైన చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు.రైతులకు సమాచారం ఇవ్వకుండా రిజర్వాయర్ గేట్లు ఎత్తిన నీటిపారుదల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద ఉధృతుని అంచనా వేయడంలో వైఫల్యం అయ్యారని, ముందస్తు జాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని తెలిపారు. వరద నీరు వెళ్లే కాలువను రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి రైతుల సహకారంతో కాలువ వెడల్పు చేయాలని సూచించారు. వరద ఉధృతికి పూర్తిగా దెబ్బతిన్న కల్వర్టును వెంటనే మారమ్మత్తులు చేపట్టాలని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైతే ఈజీఎస్ నిధులతో పనులు చేపట్టాలని అందుకు కలెక్టర్ తో స్వయంగా మాట్లాడుతానని అధికారులకు తెలిపారు. 15రోజులలో రోడ్డు పనులు పూర్తి చేయాలని అన్నారు. అలాగే శాశ్వత ప్రాతిపదికన వంతెన నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ, పంచాయతీ రాజ్, నీటిపారుదల, పశు సంవర్ధక శాఖ అధికారులతో పాటు తహసీల్దార్, ఎంపిడివో, ఇతర అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దోమడుగు నుండి బొంతపల్లి ప్రధాన రహదారిపై నిరసన




**ప్రజాపక్షం/ గుమ్మడిదల ;**వ్యర్త రసాయనాల వల్ల నల్లకుంటగా మార్చిన హెటిరో డ్రగ్స్ యూనిట్ 1 పరిశ్రమను వెంటనే ఎత్తవేయాలని గ్రామ ప్రజలు దొమడుగు పురవీదులతో పాటు బొంతపల్లి కమాన్ ప్రధాన రహదారి పై ర్యాలి నిరసన కార్యక్రమాలను శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాలుష్య వ్యతిరేక పోరాట సమితి సభ్యులు బాబురావు మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యాలతో వివిద పార్టీల నాయకులు అధికారులు పరిశ్రమలు ఇచ్చిన తాయిలాలకు తలొగ్గి సామాన్య ప్రజలకు జరుగుతున్న ముప్పును పట్టించుకోవడం లేదన్నారు. సుమారు గత నెల 15 రోజుల నుండి జరుగుతున్నటువంటి పోరాటం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించినప్పటికి అధికారుల్లో మాత్రం చలనం రాక పోవడానికి కారణం ఏమిటో అని ఆశ్చర్యపోతున్నారు. పరిశ్రమ యాజమాన్యాలు ఇస్తున్న నజరానాలకు తలొగ్గకుండా గ్రామీణ ప్రజల ముప్పును పరిగణలోకి తీసుకొని వెంటనే సంబందిత అధికారులు రసాయన వ్యర్థ జలాలను వదులుతున్న పరిశ్రమంలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఎందరో పర్యావరణ ప్రేమికులు గ్రామాన్ని సందర్శించినప్పటికి సంబందిత శాఖ అధికారులు స్పందించడంలో అలసత్వం విడాలన్నారు. వెంటనే నల్లకుంటను పరిశీలించి దాని వల్ల జరిగే ముప్పును పరిగణంలోకి తీసుకొని సంబందిత పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ,మహిళలకు యువకులు , రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేనిచో ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

## వరద నష్టం కలిగిన పలు కాలనీలో ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టి తొలగింపు



**ప్రజాపక్షం/హనుమకొండ:** భారీ వరదలతో ముంపునకు గురైన పలు కాలనీలో పేరుకుపోయిన బురద మట్టిని తొలగించేందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం నుండి హనుమకొండ పరిధిలోని సమ్మయ్య నగర్, అమరావతి నగర్, జవహర్ నగర్, గోపాలపూర్, ఇతర కాలనీల్లో ఆరు ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టిని అగ్నిమాపక శాఖ సిబ్బంది తొలగిస్తున్నారు. వరద ముంపు కారణంగా ఆయా కాలనీల్లో ఇండ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రోడ్లపై బురద మట్టి పేరుకుపోయి ఉండగా ఫైర్ ఇంజన్లను తెప్పించి శుభ్రం చేయిస్తున్నారు. హనుమకొండ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది అగ్నిమాపక సిబ్బంది ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా కాలనీల్లో కొనసాగుతున్న సహాయక చర్యలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు. హనుమకొండ, పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ ల నుండి ఆరు ఫైరింజన్లతో సహాయక చర్యలను చేపడుతున్నారు. ఫైర్ ఇంజన్ల నుండి నీటి ప్రెషర్ తో బురద మట్టి తొలగింపు చర్యలతో ముంపు బాధిత కాలనీల ప్రజలకు ఊరట లభిస్తుంది.



# రాజుపేట ప్రభుత్వ పాఠశాలకు డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేత

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రాజుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.శ్రీలక్ష్మి అధ్యర్యంలో జాదవ్పూర్ యూనివర్సిటీ ఆలుమినీ అసోసియేషన్ హైదరాబాద్ ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 60 వేల రూపాయల విలువైన డ్యూయల్ డెస్క్ బెంచీలు పీఎం శ్రీ రాజుపేట ఉన్నత పాఠశాలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో జేయూ అసోసియేషన్ తరపున హైదరాబాద్ గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ అయింద్రిలా గోషల్ మాట్లాడుతూ, విద్యార్థులుగా కేవలం పాఠశాలకు రావడం పాఠ్యపుస్తకాలు చదవడం కాకుండా అదనపు విజ్ఞానాన్ని కూడా పెంచుకోవాలన్నారు. అదే విధంగా ఉన్నత వ్యక్తిత్వాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. మరొక సేవా సంస్థ ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ ములుగు వ్యవస్థాపకులు పింగళి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే మట్టిలో మాణిక్యాలు వారే రేపు కాబోయే దేశ నిర్మాతలు అనే ఏకైక లక్ష్యంతో అనేక రకాల రూపాలలో ఈ విధమైన సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. చెడు అనేది తమ దృష్టిలోకి రాకుండా మంచి అనేటువంటి వాటిపైనే ఏకాగ్రత కలిగి ఉండి తమ ఉన్నత లక్ష్యాన్ని చేదించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఎక్కడో జాదవ్పూర్ యూనివర్సిటీ పశ్చిమ బెంగాల్లో కలుసుకున్నటువంటి వేరువేరు రాష్ట్రాల వ్యక్తులు హైదరాబాద్ కేంద్రంగా తమ యొక్క వృత్తి బాధ్యతను నిర్వర్తిస్తూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ యొక్క సహాయ సహకారాలు అందించడం అభినందించదగ్గ తగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్ పర్సన్ ఎర్రం సుమతి వీడిసి మెంబర్ జ్యోతి దేబోపం చక్రబర్తి సెక్రటరీ సౌరవ్ చౌదరి అభి మజుందార్ ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పింగళి నాగరాజు, ఎల్కతుర్తి శ్రీహరి సందీపాన్, రాయ్ పియాలి రాయ్, శుభరో ఘోషల్ అభిజిత్ సుధేష్ణ భట్టాచార్జీ, శ్రీధర్ బాబు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. శనివారం వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ లకు ఎర్రబెల్లి వినతి పత్రం వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ లకు ఎర్రబెల్లి వినతి పత్రం అందించిన అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు,హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితేల సతీష్ హనుమకొండలో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలపై సర్వే నిర్వహించాలని మ్యాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేవలం ప్రకటనలకు, హామీలకు పరిమితం కాకుండా నష్ట పోయిన ప్రతి రైతు కు వెంటనే పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని, రైతులు అధైర్య పడొద్దని, మీకు న్యాయం జరేగే వరకు మీ పక్షాన పోరడుతామని అని అన్నారు .ఇదంతా ఈ కాంగ్రెస్ అసమర్థ పాలనా వల్లనే ఇంత నష్టం జరిగిందని, అదే సమయానికి నీళ్లు, యూరియా ఇచ్చి కొనుగోళ్లు సెంటర్ ఏర్పాట్లు పూర్తి చేస్తే ఇంత నష్టం ఉండేది కాదని, కాబట్టి దీనికే ఈ ప్రభుత్వమే బాధ్యత తీసుకొని నష్టపరిహారం తక్షణమే ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** కార్మికుల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించేది, కార్మికుల వేగుచుక్క సీఐటీయూ అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ అన్నారు. శనివారం మండలంలోని ధర్మాపురం పడమటి తండా (డి) గ్రామంలో సీఐటీయూ గద్దెను నూతనంగా నిర్మించారు. ఈ గద్దెను విజేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు హమాలీ సంఘం అధ్యక్షులు బానోతు వీరన్న అధ్యక్షత వహించగా విజేందర్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ కేంద్ర బీజేపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నటువంటి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం వలన కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పని గంటలు 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ చేసినటువంటి జీవో నంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు కార్మికులంతా ఐక్యంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 7న జిల్లా కేంద్రంలో జరిగే సీఐటీయూ 4వ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, నాయకులు వెంకట్‌రెడ్డి, నవీన్‌కుమార్, కిషన్, రాజు, రవి, శ్రీను, సోమన్న, రవికుమార్, గోపి సింగ్, సంతోష్, నవీన్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

## జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జిల్లాలో అవగాహన లేక జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టాలని, బాల్య వివాహరహిత జిల్లాగా మార్చాలని జిల్లా సంక్షేమ అధికారి జి.మల్లేశ్వరి అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి డిసెంబరు 1 వరకు నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలను జరపాలని డిడబ్ల్యూ ఓ మల్లేశ్వర మేడం తెలిపారు. బాల బాలికలకు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, బేటి బచావో బేటి పడావో, వంటి కార్యక్రమాల పైన నెల రోజులు జిల్లాలోని ప్రతి గ్రామం, మండలంలో అవగాహన కార్యక్రమాలను పాఠశాల కళాశాలలో నిర్వహించాలని ఆ శాఖ పరిధిలో పనిచేస్తున్న డిసిపియు, సఖి, మహిళా సాధికారికత కేంద్రం విభాగాలు కలిసి నిర్వహించాలని డిడబ్ల్యూ ఓ తెలిపారు. బాల్యవివాహారహిత జిల్లాగా రూపుదిద్దడమే ధ్యేయంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనూష, గాయత్రి, కళావతి, మమత, తిరుపతి, సోషల్ కుమార్, ప్రవీను, రామ్ చరణ్, సాయిరాం, సురేష్ పాల్గొన్నారు.

# పిల్లల్లో నాయకత్వ గుణాలు పెంపొందించాలి

**ప్రజాపక్షం/నూగురు వెంకటాపురం:**వెంకటాపురం మండలం ఆలుబాక జడ్పీ పీఎస్ పాఠశాలలో శనివారం ఉదయం కాఫడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లల వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి హెడ్‌మాస్టర్ రమేష్, కాఫడ్ డైరెక్టర్ లూర్థు రాజు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పిల్లలు చదువుతో పాటు నాయకత్వ గుణాలు పెంపొందించుకోవాలని, ఇతరుల మాట వినడం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, సహకారం, సేవాభావం వంటి గుణాలు అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో కాఫడ్ కోఆర్డినేటర్లు హనుమంతు, కామేష్, యనిమేటర్స్ భాస్కర్, ప్రశాంత్, నరేష్, ఉష, పద్మ, ఇందిరా పాల్గొన్నారు.

# పత్తి రైతుకు శాపంగా కపాస్ కిసాన్ యాప్

## రైతు సంఘం జిల్లా కార్యదర్శి సొప్పరి సోమయ్య

**ప్రజాపక్షం/జనపగామ:**కపాస్ కిసాన్ యాప్ పత్తి రైతులకు షాపంగా మారిందని, వెంటనే షాన్‌ను తొలగించి రైతులు స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం కల్పించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పరి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పత్తిని అమ్ముకోవాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిసిఐకి అమ్మాలంటే కపాస్ కిసాన్ యాప్‌లో తమ పేరు, పంట విస్తీర్ణం నమోదు చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల వద్ద స్వేచ్ఛగా పత్తిని కొనుగోలు చేసే స్థితిలో ప్రభుత్వం లేదా అని ప్రశ్నించారు. ఎక్కడ సిసిఐ కేంద్రం ఉంటే అక్కడ రైతులు పత్తి పంటను అమ్ముకునే విధంగా అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందనానరు. రైతులు వ్యక్తిగతంగా కపాస్ కిసాన్ యాప్‌ను ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసి తమ మోబైల్ నెంబర్‌లో లాగిన్ కావాల్సి ఉందన్నారు. సెల్‌పోన్ లేని రైతుల పరిస్థితి ఏంటని మండిపడ్డారు. స్లాట్ బుక్ చేసిన తరువాత నాలుగైదు రోజులకు పత్తి తీసుకెళ్లాల్ని వస్తుందని, పోన్ మీద అవగాహన లేని రైతులు పరిస్థితి ఏంటని మండిపడ్డారు. రైతులు తమ పంటను మిల్లులు, సిసిఐ కేంద్రానికి తీసుకెళ్లగానే వెంటనే కొనుగోలు చేసే పెసిలిటీ కల్పించాలన్నారు. రైతులకు మోలు చేయని నిబంధనలు ఎందుకని ప్రశ్నించారు. కపాస్ కిసాన్ యాప్ వెంటనే తొలగించి సిసిఐ కేంద్రాల వద్ద రైతులను నేరుగా పత్తి విక్రయించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

# దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు తరలిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీ ఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ శనివారం హైదరాబాద్‌లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు రఘునాథపల్లి మండల ఎంఆర్‌పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లడం జరిగింది. హైదరాబాద్‌కు తరలివెళ్లిన వారిలో ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, కోడిడేటి కుమార్, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ఎంఎస్పీ జిల్లా నాయకులు మచ్చ అబ్బయ్య, పుప్పాల రాజు, జేరిపోతుల రవీందర్, ఆరూరి దయాకర్, మచ్చ అఖిల్, జేరిపోతుల సతీష్, గ్యాదరి అశోక్, మచ్చ నిఖిల్, మహేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో వరి పంట పరిశీలన



**ప్రజాపక్షం/వేలేరు :** మండలంలోని వేలేరు,పీచర,సోడషపల్లి గ్రామాలలో మొంథ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరిపంటను శనివారం వేలేరు మండలవ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.ఈసంధర్భంగా మండలవ్యవసాయశాఖ అధికారి కవిత మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలోని వరి పంట ప్రాథమిక పరిశీలనలో బాగంగా 1700 ఎకరాలలో ఏకకాంలో వరి పంటకు నష్టం జరిగిందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎవరిదైనా వరి పంట నష్టం జరిగితే మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఎఇఒ లను సంప్రదించి మీవివరాలను నమోదు చేసుకోగలరని తెలిపారు కార్యక్రమంలో ఎఇఒలు రాజశేఖర్,విజయ్,శిల్ప వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు బలోపేతం కావాలి



ప్రజాపక్షం/ములుగు:మహిళా సంఘాలు బలోపేతం కావాలని డిపిఎం(ఫైనాన్స్) నీలవేణి అన్నారు. ములుగు మండల కేంద్రంలోని నవభారతి మండల సమాఖ్య భవనంలో మండల మహిళా సమాఖ్య ప్రత్యేక సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు గౌడ లక్ష్మి, కార్యదర్శి డి శారదల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి డిపిఎం(ఫైనాన్స్) నీలవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సంఘాలలో చిన్న సంఘాలలో, మండల సమాఖ్యలలో సంఘాల పుస్తక నిర్వహణ, ఆర్థిక అంశాలపై, ఆదాయ అభివృద్ధి వ్యాపార కార్యక్రమాలు ఒక యూనిట్‌గా చేస్తూ మహిళలు కోటీశ్వరులు కావాలని ప్రభుత్వం సంకల్పం చేస్తుందని అన్నారు. మహిళలు కుటుంబాలు బలోపేతం కావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు కొమురవెల్లి పావని, గోపు మమత, ఏపిఎం శ్రీనివాస్, సిసిలు లక్ష్మి, విజయ, సునిత, విజయలక్ష్మి, మండల సమాఖ్య అకౌంటెంట్ కిషన్‌రావు, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్‌కు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

ప్రజాపక్షం/ములుగు:విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్‌కు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఏఐటియుసి జంపాల రవీందర్ ఒక ప్రకటనలో కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ శనివారం దేవగిరి పట్టణంలో ధరావత్ రవీందర్(42) వయస్సు గల కార్మికుడు దేవగిరిపట్నం గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ పనిచేస్తూ చెత్త సేకరిస్తున్న సమయంలోనే గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని, అతడికి ఇద్దరు చిన్న పిల్లలు భార్య అతనిపై ఆధారపడి జీవిస్తారు కనుక ధరావత్ రవీందర్‌కి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా పంచాయతీరాజ్ శాఖ నుండి చెల్లించి ఆ కుటుంబంలో ఎవరికైనా ఉద్యోగంచేసేఅవకాశం కల్పించాలని అన్నారు.

## మల్లూరు క్షేత్రంలో భక్తుల రద్దీ

ప్రజాపక్షం/మంగపేట:మండలంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు హేమచల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్లను దర్శించు కోవడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాకుండా హైదరాబాద్ ఖమ్మం ఆంధ్రప్రదేశ్ నుండి భక్తులు ఆలయానికి బారులు తీరారు కార్తీకమాసం రెండవ శనివారం కావడంతో భక్తులు ముందుగా చింతామణి జలపాతం వద్ద స్నానాలు ఆచరించి దర్శనానికి బారులు తిరిన భక్తులతో శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో హరి నామ స్మరణతో మార్మోగింది. స్వామివారి దర్శనం చేసుకొని పూలు పండ్లు పసుపు కుంకుమ కానుకలు సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఆలయ ఈఓ కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు వచ్చిన భక్తులకు స్వామి వారి పేరు మీద అర్చనలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బాధిత రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు చెల్లించాలి

గూడూరు బిసిజెఎసి చైర్మన్ చీర భిక్షపతి కన్వీనర్ కట్ల విష్ణు




ప్రజాపక్షం/గూడూరు;మొంథ తుఫాన్ బాధిత రైతులకు ఎకరాకి 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు పెద్ద కాసు కుమారస్వామి గూడూరు బిసి జెఎసిచైర్మన్ చీర భిక్షపతి జెసి కన్వీనర్ కట్ల విష్ణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొంథ తుఫాన్ సృష్టించిన ప్రకృతి విలయానికి చేతికొచ్చిన వరి పంట పత్తి మిర్చి మొక్కజొన్న కూరగాయలు తోటలు పూర్తిగా పనికిరాకుండా పోయాయని మరకొన్ని చోట్ల పంట పొలాలపై నుండి వరద నీరు పారడం వల్ల పాక్షికంగా దెబ్బతిన్నాయని వారు అన్నారు.వర్షం వల్ల జరిగిన వాస్తవికతను దృష్టిలో పెట్టుకోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులను క్షేత్రస్థాయిలో పంపించి సర్వే నిర్వహించి నష్టాన్ని అంచనా వేసి ప్రతి రైతుకు ఎలాంటి నిబంధనలు లేకుండా ఎకరాకు 25 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా కుంటే తొత్వారం బిసి నాయకులుగా మరింత ఆందోళన కార్యక్రమాలను చేస్తామని హెచ్చరించారు.

## దొడ్డివాడ వాసులకు వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలి



ప్రజాపక్షం/ములుగు:సిసి రోడ్డు లేక ఇబ్బది పడుతున్న దొడ్డివాడ వాసులకు వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జంగాలపల్లి గ్రామంలోని దొడ్డివాడలో నివాసం ఉంటున్న వారి ప్రదేశాన్ని సందర్శించిన సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ దొడ్డివాడ నుండి అంగడి రోడ్డుకు మధ్యలో రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న దొడ్డివాడ ప్రజలు ఇప్పటికే అనేక పర్యాయాలు గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకెళ్ళిన స్పందించడం లేదు. కనుక జంగాలపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంటనే స్పందించి దొడ్డివాడ నుండి అంగడి రోడ్డు వరకు సిసి రోడ్డు వెంటనే నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలగాని కొమురయ్య, గడ్డం కవిత, వైనాల సారయ్య, కొత్తపల్లి సరోజన, కంచర్ల సరోజన, వైనాల సరోజన, లక్ష్మి, గడ్డం నీలమ్మ, పాల్గొన్నారు.

## బాధితులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకన్న పరామర్శ




ప్రజాపక్షం/గూడూరు; మొంథ తుఫాన్ తో నష్టపోయిన కుటుంబాలను గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న కురుమ సంఘం మా నుకోట జిల్లా అధ్యక్షుడు చీర అశోక్ కలిసి పరామర్శించారు.ఈసందర్భంగా తుఫాన్ ప్రభావంతో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పొనుగోడు గ్రామానికి చెందిన గొల్ల కురుమలకు చెందిన సుమారు 56 గొర్లు చనిపోయాయని బీద కుటుంబానికి చెందిన పోతరాజు వీరయ్య పోతరాజు కట్టయ్య ముదురు చెన్నయ్య కుండే కోమరయ్య కర్రె సాయిలు కోరే వీరయ్య కొమ్మల కుటుంబాలను వారు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వెటర్నరీ డాక్టర్ రాయుతో మాట్లాడి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం ఇచ్చె విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు ఉపేందర్ సాంబయ్య కేండే కిషన్ వీరయ్య కుమారస్వామి ఐలయ్య దేవేందర్ పోతరాజు రవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



ప్రజాపక్షం/భూపాలపల్లి :రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ కోరారు. శనివారం జిల్లా కేంద్రం లోని కృష్ణ కాలనీ కి చెందిన వైశాలి పాలి, ఆయేషా పాలి, అస్మిత పాలి స్కూలు బస్సు లేట్ కావడంతో స్కూటీపై పిల్లలను తీసుకొని భూపాలపల్లి నుండి పరకాల వైపు జాతీయ రహదారిలో వెళుతూ బిట్స్ స్కూలుకు మరలుతున్న క్రమంలో పరకాల నుండి భూపాలపల్లి వైపు వస్తున్న కారు స్కూటీకి ముందు నుండి వేగంగా వచ్చి ఢీకొట్టడంతో స్కూటీ పై ఉన్న విద్యార్థులు గాయాలతో ఉన్న విద్యార్థులను సంఘటనా స్థలంలో ఉన్న స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ జిల్లా నాయకులతో కలిసి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు వెళ్లి పిల్లలను పరామర్శించి జరిగిన ప్రమాదాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## మండల పెయింటర్స్ అధ్యక్షుడిగా నాగెల్లి వెంకన్న ఎర్రబెల్లి సురేష్



ప్రజాపక్షం/గూడూరు; మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పెయింటర్స్ యూనియన్ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది.నూతన అధ్యక్షులుగా నాగెల్లి వెంకన్న ఎర్రబెల్లి సురేష్ ఉపాధ్యక్షులుగా మునిగాల ప్రశాంత్ కోశాధికారి కందిపాడు రవి కార్యదర్శిగా నరసింహారావు సహాయ కార్యదర్శిగా నీలం వినయ్ కోల శ్రీధర్ కార్యవర్గ సభ్యులుగా ఎస్కే అజీత్ పాషా తంగళ్ళ పల్లి ఉపేందర్ రాకుశ్ వీరస్వామి మహేష్ ను ఎన్నికయ్యారు.

## కంబైండ్ హార్వెస్టర్‌తోనే వరికోతలు

మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్



ప్రజాపక్షం/గూడూరు; గత మూడు రోజుల క్రితం కురిసిన ఆకస్మిక తుఫాన్ దాటికి భారీ ఎత్తున వరి పంట నేలకొరిగిందని దానిని కోసేందుకు సాధ్యమైనంతవరకు కంబైన్డ్ హార్వెస్టర్ తోనే కోయాలని గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ సూచించారు.శని వారం గూడూరు మండల కేంద్రంలో ఆయన అధిక వర్షాలు వరికోత సూచనలపై రైతులకు పలు విజ్ఞప్తులు చేశారు. ఈసందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ వర్షం తగ్గిన తర్వాతే మాత్రమే కోతలు ప్రారంభించాలని పంట పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోయాలని అన్నారు. పోలంలో కోసేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఈ తుఫాన్ ప్రభావిత పంట నష్టాన్ని ప్రభుత్వానికి నివేధిక అందజేసి రైతులకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి




ప్రజాపక్షం/తొర్రూరు : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి ఉడుత వేణు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నిర్వహించిన సమావేశంలో వేణు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినా నేటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం శోచనీయమన్నారు. ఒక్క జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక కోసం అజారుద్దీన్‌కి మంత్రి పదవి ఇవ్వడం అనేది కాంగ్రెస్ పార్టీ అనైతికతకు నిదర్శనమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అఖిల్, ఉపాధ్యక్షులు సిద్ధు, నాయకులు సాయి సందీప్, ఉదయ్ కిరణ్, బన్నీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్ అందజేత

ప్రజాపక్షం/కన్నాయిగూడెం:మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ఇన్‌చార్జి జాడి రాంబాబుల ఆధ్వర్యంలో సర్వాయి గ్రామానికి చెందిన యువతకు వాలీబాల్ కిట్టును శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సీతక్క తనయుడు, యువనేత రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య వాలీబాల్ కిట్టును క్రీడాకారులకు పంపడం జరిగిందన్నారు. యువత విద్యతో పాటు ఆటలు కూడా చాలా ముఖ్యమని యువత అన్ని క్రీడల్లో రాణించి మున్ముందు గొప్ప గొప్ప క్రీడారంగాల్లో పేరు తెచ్చుకోవాలని కుంజా సూర్య కోరారన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిదిరి సుమన్, మండల సీనియర్ నాయకులు కోరం రాజు, బుట్టాయిగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనగాం వసంతరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి గోపి, పాల్గొన్నారు.

## ఎఐటియుసి గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండూరు గ్రామ ఎఐటియుసిగ్రామ కమిటీని మండల కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కదిరి దేవేందర్, ఉపాధ్యక్షులుగా రామారపు, రంజీత్, ప్రధాన కార్యదర్శిగా పెండ్లి వెంకన్న, కార్యదర్శిగా పెండ్లి రమేశ్, కోశాధికారిగా మామిడి శ్రీనివాస్, సభ్యులుగా పెండ్లి చిన్న రవి, రామారపు వెంకటయ్య, సురేష్, రామచంద్రు, నరేశ్, రమేశ్, పెండ్లి యాకయ్య, రాములు, ఎల్లయ్య, నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## దీక్షకుంటలో వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నెక్కొండ:** మండలంలోని దీక్షకుంట గ్రామంలో శనివారం నెక్కొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఎస్‌ఏఎం/ఎంఎఎం స్క్రీనింగ్, ఆర్‌ఐ సెషన్ మానిటరింగ్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు. గ్రామస్థులకు ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం ప్రాముఖ్యతపై వైద్యాధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండంలోని ఎకె తండా బిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు హలావత్ రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం మృతుడి చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి రంగు కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి శ్రీనివాస్‌రెడ్డి ఆర్ధికసాయం



**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని కిష్టాపురం గ్రామ మాజీ ఎంపిటిసిగిద్దె రేణుక భర్త గిద్దె యాకయ్య అనారోగ్యంతో హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్, నాయకులు అష్రఫ్ పాషా, చందురాం, చిలువేరుసాయిగౌడ్,ల్యాదెళ్లప్రశాంత్‌పాల్గొన్నారు.

## సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శిగా దండు లక్ష్మణ్ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/ వరంగల్ :** వరంగల్ శివనగర్‌లో జరిగిన వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శిగా దండు లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. దండు లక్ష్మణ్ 2007 నుండి కార్యకర్తగా మొదలుపెట్టి అఖిల భారత యువజన సమాఖ్యలో వరంగల్ నగర అద్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అనేక యువజన ఉద్యమాలలో పనిచేస్తూ యువకుల సమస్యలపై పోరాటం కొనసాగించారన్నారు. తెలంగాణ సాధన పోరాటంలో క్రియాశీలకంగా పనిచేశారని, బయ్యారంకు తెలంగాణ హక్కు అనే నినాదంతో 18 రోజులపాటు బయ్యారం నుండి వరంగల్ కలెక్టరేట్ వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. క్రియాశీల ఉద్యమాలలో పాల్గొంటూ సిపిఐ పార్టీ వరంగల్ నగర కార్యవర్గ సభ్యులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేశారు. నిలువ నీడ లేని పేద ప్రజల కోసం భూ పోరాటాలలో పాల్గొన్నారు. పోరాటాలలో భాగంగా అనేక సార్లు అరెస్టులు కావడం జైలుకు వెళ్లడం జరిగింది. దండు లక్ష్మణ్ ఉద్యమాలను పోరాటాలను చూసిన సిపిఐ పార్టీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దండు లక్ష్మణ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు కొనసాగిస్తానన్నారు.

## సుంకరి అల్వార్ దాస్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ వరంగల్ :** వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు సుంకరి అల్వార్ దాస్ 95 వ జయంతి వేడుకలను రంగశాయిపేట లోని వాగ్బట యోగ అండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు పెసర నిరంజన్ రెడ్డి అధ్యక్షత వహించగా వాకర్స్ ఇంటర్నేషనల్ 303 ఎలెక్ట్ గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆరోగ్య సమాజ నిర్మాణంలో అల్వార్ దాస్ సేవలు విశిష్టమైనవని, ప్రతి వాకర్ ఈ సందర్భంగా వారిని స్మరించుకోవాలని, ఆరోగ్య సమాజం నిర్మాణం లో క్లబ్ తరపున విస్తృతంగా కార్యక్రమాలను చేపట్టాలని వారు సూచించారు.. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అమెరికాలో ప్రారంభించబడ్డ లయన్స్ క్లబ్ , రోటరీ క్లబ్ లకు దీటుగా మన తెలుగువాడు అల్వార్ దాస్ చే స్థాపించబడిన వాకర్స్ ఇంటర్నేషనల్ విదేశాలలో కూడా విస్తృత ప్రచారం పొందిందని, దాసు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా ప్రజలకు సేవ చేయడమే కాకుండా అనేక విద్యాసంస్థలు స్థాపించి విద్యావ్యాప్తి కూడా తోడ్పడ్డారని వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాండ్ల మధుసూదన్,మాజీ అధ్యక్షులు దొమ్మాటి సుభాష్, సంఘం కోశాధికారి గుర్రపు రామచందర్, ఎలెక్ట్ సెక్రటరీ పోశాల కన్నయ్య, కరుణాకర్, రమేష్, నవీన్ రెడ్డి ,రాంబాబు, శ్రీధర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు...

## వేగవంతంగా బురద తొలగింపు పనులు

### అధికారులకుబల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వేగవంతంగా బురద తొలగింపు పనులు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం హన్మకొండ పరిధిలోని వాజ్ పేయి కాలనీ, టివి టవర్ కాలనీ, ప్రగతి నగర్, వివేక్‌నగర్ , అమరావతినగర్, సమ్మయ్యనగర్, వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి పునరుద్దరణ పనులు చేపట్టడానికి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వరద ప్రభావం వలన దెబ్బతిన్న ఇళ్లతో పాటు ఏర్పడ్డ నష్టాన్ని అంచనా వేయాలని యంత్రాలతో పాటు పెద్ద సంఖ్యలో సిబ్బంది వినియోగించి ఏర్పడ్డ చెత్తతో పాటు బురదను వేగవంతంగా తొలగించాలని లేకుంటే వ్యాధుల సంక్రమణ జరుగుతుందని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో సరఫరా అవుతున్న తాగునీటిని పరిశీలించి కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నాటి వసంత మేఘ గర్జన కాలం నుంచి నేటి వరకు భారత విప్లవోద్యమంలో అనేకమంది పీడిత తాడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని, అందులో నక్సల్ బరి నిప్పు కనిక చారు మజుందార్ ప్రతిఘటన ఉద్యమ రూపశిల్పి చంద్ర పుల్లారెడ్డి, కోట్ల రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య, జంపాల ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కొల్ల వెంకయ్య, లడాయిగడ్డ ఎన్‌కౌంటర్‌లో అసలు బాసిన ఎల్లన్న రోడ్ల గడ్డ ఎన్‌కౌంటర్‌లో లింగన్న, మురళి, భక్త చింతలపల్లి, ఎన్‌కౌంటర్‌లో గణేష్, ముష్మి అమరవీరులు తదితరులు ఈ నేలతల్లి విముక్తి కోసం తమ నిండు ప్రాణాలను బలిదానం చేశారని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. నర్సంపేట పార్టీ కార్యాలయంలో కరపత్రాల ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి దోపిడి పాలకవర్గ పార్టీలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా భౌల జాతి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం ఈ పార్టీలు పనిచేస్తున్నాయని, ఈ దేశంలో నక్సలిసాన్ని 2026 మార్చి 31 నాటికి తుదముట్టిస్తామని, నామరూపాలు లేకుండా చేస్తామని ప్రగల్బాలు పలుకుతున్న మోడీ అమిత్యాలు ఎందుకు ప్రజల సమస్యలను పరిష్కారం చేయట్లేదు అని మధ్యభాగంలో లభ్యమవుతున్న కోట్లాది రూపాయల ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ప్రధానంగా ఆదాయం అంబానీలకు దోచిపెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, పివైఎల్ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి పూలక్కా అఖిలభారత రైతుకూలీ సంఘం యాకయ్య తదితరులుపాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కీ.శే డెంకల రామయ్య గౌడ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం సందర్శించి వారి వారి కుమారులైన ఆర్‌ఎంపి డాక్టర్ డెంకల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త డెంకల సుధాకర్ గౌడ్‌లను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సొసైటీ డైరెక్టర్లు,మాజీసర్పంచ్‌లుపార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ఎంపిడిఒను కలిసిన లంబాడి జెఎసి అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపురం మండల నూతన ఎంపిడిఓగా అద్వైత బాధ్యతలు చేపట్టగా ఆమెను లంబాడి జెఎసి నాయకులు కిషన్ నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని గిరిజన తండాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని కోరారు. గిరిజన తండాలలో గిరిజనులకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. గిరిజనులలో సమాజం పట్ల అవగాహన పెంపొందించాలన్నారు. పౌర హక్కులు, వైద్యారోగ్య విద్యపై పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల లంబాడి జెఏసి ముఖ్య సలహాదారులు జాటోత్ సదర్ లాల్ నాయక్, జాటోత్ బాలు నాయక్, లంబాడి మండల నాయకులు బాధవత్ బాలకిషన్ నాయక్, భూక్య వెంకన్న నాయక్, గుగులోతు బాలు నాయక్, తేజవత్ యాకూబ్ నాయక్, బోడ పుల్ సింగ్ నాయక్, మూడు వీరన్న నాయక్, జాటోత్ రమేష్ నాయక్, ఖానాపురం గ్రామ లంబాడి జెఎసిఅధ్యక్షుడు భూక్య నాగ నాయక్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ నగరంలోని శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక ఏకాదశి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు శ్రీవారి ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ వ్రతాలలో 100 జంటలు పాల్గొన్నాయని వ్రతం అనంతరం వారికి అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారని ఆలయ ఈఓ కిషన్‌రావు, ఆలయ చైర్మన్, ప్రధాన అర్చకులు పరాశరం శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు సిబ్బంది, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొమ్ముక రవి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొమ్ముక రవి ఎన్నికయ్యారు. ఈనెల 28, 29,30 వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలో భాగంగా రాష్ట్ర కార్య వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శికి ప్రత్యేక ధన్యవాదములు నాపై నమ్మకంతో రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్న సందర్భంగా విద్యార్థి పోరాటాలు ఉధృతం చేస్తూ సరైన ఉద్యమాల నిర్మిస్తానని పిడిఎస్‌యూ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెట్రోల్ బంక్ ప్రారంభం




**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని చేర్యాల రోడ్డులో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను శనివారం మండల కేంద్రానికి చెందిన బంకు నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేసి, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోల్, డిజిల్‌ను వినియోగదారులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మాజీ సర్పంచ్ బాలకిషన్ గౌడ్, ఎండీ గౌస్, బుచ్చిరాజు, కరుణాకర్, ధర్మచారి, గ్రామస్థులు వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు సిజెపై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** సుప్రీంకోర్టు సీజే బీఆర్ గవాయ్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు బొడ్డు నవీన్ మాదిగ అన్నారు. శనివారం ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు హైధరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నుండి బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు శాంతియుత నిరసన కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ సీజేఐ దాడి జరిగి నెలరోజులు గడుస్తున్నా ప్రభుత్వాలు కనీసం కేసు నమోదు చేయకపోవడం సిగ్గు చేటని యావత్తు ప్రపంచం కూడా గమనిస్తూ ఉందన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించే వ్యక్తులను దేశ ద్రోహులుగా పరిగణించి సుమోటోగా కేసులు నమోదు చేసి చట్టపరమైన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నాయకులపై ప్రేమను ఎత్తుకు చేర్చిన అభిమాని బండి చైతన్యరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రపంచంలో అత్యంత ఎత్తైన ప్రాంతాలలో ఒకటైన ఉమలింగ్లా పాస్ పర్వతంపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ గర్వాన్ని ప్రపంచానికి చాటిన యువకుడు బండి చైతన్యరెడ్డి సాహసయాత్రలో భాగంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరెడ్డి ఫోటోలను అక్కడ ప్రదర్శించడం తాను నమ్మిన నాయకుల పట్ల ఉన్న గాఢమైన అభిమానం, ఆరాధనను ప్రతిబింబించారు. జెండా పక్కనే తాను గౌరవించే నాయకులు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ఫోటోలు ఉంచడం ద్వారా తన రాజకీయ విశ్వాసాన్ని, ప్రేరణను ఆకాశమంత ఎత్తుకు చేర్చారు. ఇలాంటి సాహసకార్యాలు యువతకు స్ఫూర్తినిస్తాయి.

# పంట నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించాలి

### బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్



**ప్రజాపక్షం/టేకుమట్ల** :మెంథా తుపానుతో వచ్చిన వరదల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి వేగవంతంగా దెబ్బతిన్న పంటలను సర్వే చేసి పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని జెఏసి కన్వీనర్, టిఆర్ఎస్ పార్టీ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ, తుఫాన్ ఊహించలేనిదని, రైతులకు జరిగిన నష్టం మాటల్లో చెప్పలేనిదని అన్నారు. ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని అన్నారు. ఆరుగాలం శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చేశారని, ప్రభుత్వానికి నివేదికలు పంపించి నష్టపరిహారం త్వరగా వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. యూరియా, విత్తనాలు దొరకక, రైతు భరోసా ఆలస్యమై, ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులకు జరిగిన నష్టాన్ని నివేదికలు తెప్పించుకొని వెంటనే నష్ట పరిహారం రైతుల అకౌంట్లలో జమ చేయాలి అని, హామీలు ఇవ్వడం కాదు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



**ప్రజాపక్షం,కమలాపూర్:** గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆకాంక్షించారు. కమలాపూర్ మండలం జూజునూర్ పల్లె గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి సహిత గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భూలక్ష్మి, మహలక్ష్మి, బొడ్రాయి సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ పూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని, గ్రామంలోని ప్రజలందరూ పండుగకు రావడం వలన గ్రామమంతా సందడిగా ఉందని అన్నారు. సహకారాన్ని ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు, కమలాపూర్ మండల నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్



**ప్రజాపక్షం/కమలాపూర్:** పేదవారి పట్ల, ఆరోగ్య రీత్యా హస్పటల్ లో చేరికైన వారికి మానవతా దృక్పథంతో అందించే సిఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో ఎలాంటి జాప్యం వహించకుండా చెక్కులు వచ్చిన వెంటనే లబ్ధిదారులకు అందజేస్తున్నామని హుజురాబాద్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూ. 9 లక్షల 92 వేల విలువ చేసే 31 చెక్కులను లబ్ధిదారులకు ప్రణవ్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చెక్కులు వచ్చిన లబ్ధిదారులు త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రం లోని ఎల్లమ్మ గుడి ఆవరణలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమర సేనా రెడ్డి మాట్లాడుతూ, యువ నాయకుడు డైనమిక్ లీడర్ డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలను ఎల్లమ్మ గుడి సన్నిధిలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గానికి ఈశాన్య దిక్కున ఉన్నందున ఈ కార్యక్రమాలైనా ఇక్కడినుండే మొదలయితాయని ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరము కృషి చేస్తున్న రోహిత్ రావు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు బాబు, మారుతి, మహేందర్, అజయ్, నసీరుద్దీన్, దేశెట్టి సీద్ధరాములు, వై.వెంకటేశం, సూర రాములు, నీల కనకరాజు, గరుగుల శ్రీనివాస్, కొమ్మాట సుధాకర్, ఆకుల బాలయ్య, భూపతి రెడ్డి, బన్నీ, మహేష్, నాగరాజు, శ్రీశైలం, రమావత్ శ్రీనివాస్, రామావత్ రాజు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు



**ప్రజాపక్షం, కమలాపూర్:** ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని జెఎన్ఎస్ గ్రౌండ్ లో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో టిజి మోడల్ స్కూల్ కమలాపూర్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అండర్ 19 విభాగంలో ఫెన్సింగ్ లో రాణించిన ఏ. సృజన్ కుమార్, నాగరాజు, బి. ప్రవళిక, డి. రుచిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనిత, ఉపాధ్యాయుల బృందం అభినందించారు. కాగా బి. ప్రవళిక ఫెన్సింగ్ తో పాటు రబ్బీ క్రీడలో కూడా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనిత మాట్లాడుతూ... రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో కూడా విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు విజయం పట్ల పాఠశాల పిడి రాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. వారు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని మల్లంపల్లి, వావిలాల, దర్దేపల్లి, పాలకుర్తి గ్రామాలలో పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డల ఆదేశానుసారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే లభిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమార స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ వేణు, మార్కెట్ కమిటి డైరక్టర్‌లు అశోక్‌రెడ్డి, స్వామి, వెంకన్న, సొసైటీ సీఈవో సత్యనారాయణరెడ్డి, ఏఈవో రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మెంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మినారాయణపురం గ్రామంలో మెంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని, పంట నష్టపరిహారం ఇవ్వకపోతే గ్రామాలలోని రైతులతో పెద్ద ఎత్తున రాస్తారోకో, ధర్నాలు చేసి ప్రభుత్వం దిగి వచ్చేలా చేస్తామన్నారు. వెంట సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్, నాయకు లు శ్రీనివాసరావు, రాంబాబు, నాగిరెడ్డి, శ్రీనివాస్, వేణు, దామోద ర్, పరుశరాములు, ఎల్లయ్య, నాగరాజు, మహేందర్, కొమురయ్య, సైదులు, నాగరాజు, శ్రీనివాస్, నారాయణ, తదితరులున్నారు.

# ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ కోరారు. హనుమకొండ జిల్లా టిఎన్‌జిఓస్ యూనియన్ కార్యవర్గ సమావేశం అలంకార్ జంక్షన్లోని టిఎన్‌జిఓస్‌భవన్ నందు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్యక్షతన జరిగినది.ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంటున్నాయని వాటి పరిష్కారం కొరకు ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు హెల్త్ కార్డులను పూర్తిస్థాయిలో అమలు చేయుటకు తగిన చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు డిఎలు ఇవ్వకపోవడం,జూలై 1 నుండి అమలు చేయాల్సిన నూతన వేతన సవరణ గురించి ప్రభుత్వం కనీసం మాట్లాడకపోవడం ఉద్యోగులలో అసంతృప్తిని రేకెత్తిస్తున్నదని పేర్కొన్నారు.గౌరవ ముఖ్యమంత్రి అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని చెప్పినప్పటికీ అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని పేర్కొన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులు వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్యోగుల మరియు రిటైర్ అయిన ఉద్యోగుల బెనిఫిట్స్ ఎప్పటికప్పుడు పెండింగ్ లో పెట్టకుండా అందించాలని పేర్కొన్నారు. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.2025 డైరీ,క్యాలెండర్ కు సంబంధించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను సాధించుట కొరకు సమస్యల సాధన సభను హన్మకొండ జిల్లాలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేయబోతున్నమని అట్టి సభకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో వచ్చేలా కార్యాచరణ రూపొందించుకుంటున్నామని పేర్కొన్నార్లు. టిఎన్‌జిఒ కేంద్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్‌ల చొరవతో ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చినట్టు పెండింగ్ బిల్లుకు సంబంధించి 750 కోట్లు రిలీజ్ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి గారికి, ఉప ముఖ్యమంత్రి గారికి, స్థానిక శాసనసభ్యులు నాయిని రవీందర్ రెడ్డి గారిక్కి, టిఎన్‌జిఒకేంద్ర సంఘ అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో్ల టిఎన్‌జిఒ యూనియన్ బలోపేతం కోసం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మెంబర్షిప్ పెంచాలని జిల్లా కార్యవర్గానికి, ఫోరంల కార్యవర్గాలకు,యూనిట్ల కార్యవర్గానికి దిశా నిర్దేశం చేయడం జరిగినది.అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా టిఎన్‌జిఓస్‌యూనియన్ జిల్లాలో ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కారం చేయుట కొరకు అనునిత్యం కృషి చేస్తున్నామని,వారిని కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నామని అన్నారు. కార్యవర్గ సమావేశానంతరం జిల్లా ఉపాధ్యక్షురాలు, మహిళా వింగ్ కన్వీనర్ రాజ్యలక్ష్మి పదవీ విరమణ చేసిన సందర్భంగా వారిని టిఎన్‌జిఓస్‌యూనియన్ పక్షాన పెద్ద ఎత్తున ఉద్యోగులు ఘనంగా సన్మానించడం జరిగినది.జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య,అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవాధ్యక్షులు శ్యాంసుందర్ ,కేంద్ర సంఘంనేతలు రాము నాయక్,జిల్లా నేతలు రాజమౌళి, చీకటి శ్రీనివాస్,సురేష్, రాజ్యలక్ష్మి ,కల్పనా, రాజేశ్వర్ రెడ్డి,భగవాన్ రెడ్డి, రాజీవ్,పైడి రాజు, మల్లేశంవెంకట్రాం రెడ్డి,వెంకన్న,కృష్ణ,శిరీష, సుధాకర్,నవీన్, సిద్ధార్థ పాల్గొన్నారు.

## మత్స్య శాఖ గ్రామ సొసైటీలకు ముగిసిన కాల పరిమితి

**కేసముద్రం/ప్రజాపక్షం:** ఇటీవల కాలపరిమితి ముగిసిన మత్స్య శాఖ గ్రామ సొసైటీలకు నూతన కమిటికి ఎన్నికలు నిర్వహించాలని జిల్లా ఇంచార్జీ మత్స్య శాఖాధికారి శివప్రసాద్ తెలిపారు. కాలపరిమితి ముగిసిన వాటిలో మండలంలోని మహమూద్ పట్నం, కోరుకొండపల్లి, ధన్నసరి, ఉప్పరపల్లి, బేరువాడ, గ్రామాలున్నాయి. వీటికి ఎన్నికలను రెండు రోజులలో నిర్వహించి నూతన కమిటీలను ఎన్నుకొని, కమిటీ సభ్యుల వివరాలను జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## ఈనెల 3న విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట సబ్ డివిజనల్ పరిదిలో ఈనెల 3న విద్యుత్ వినియోగదారుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఏడిఈ యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్, లైన్ సమస్యలు ఉన్నట్లు తెలిపితే వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే జన్మధినంలో కొడకంచి బ్రదర్స్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు జన్మధిన వేడుకల సందర్భంగా ఆయన ముఖ్య అనుచరులు మండల కేంధ్రమైన శివ్వంపేటకు చెందిన కొడకంచి శ్రీనివాస్‌గౌడ్ తనయుడు కొడకంచి శివప్రసాద్‌గౌడ్ శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, శివగౌడ్ మాట్లాడుతూ పేదల కష్ట సుఖాలతో పాటు పంచుకొని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు భగవంతుడి చల్లని దీవెనలతో ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెనోోన్న జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు.

# కల్వకుంటలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లీల గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ రెండవ రోజు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై పేషెంట్లకు ఉచిత మెడిసిన్ ను హమాలీ కార్మికులకు టీ షర్టులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ నాయక్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అందుకోసమే ప్రతి గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. బిపి, షుగర్, లాంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించడం కూడా జరుగుతుందన్నారు. మండలంలో ప్రతి గ్రామానికి చెందినటువంటి ప్రతి ఒక్కరూ ఈ ఉచిత హెల్త్ క్యాంపుకు హాజరై ఉన్నటువంటి సమస్యలకు తగిన మందులను ఇచ్చి తగిన సూచనలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉచిత



హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నటువంటి లీలా గ్రూప్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో గ్రామస్తులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, మహమ్మద్ మసూద్ అలీ, కుంచన రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున ఫోన్లు రికవరీ కావడం సంతోషకరం

## జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున ఫోన్లు రికవరీ కావడం సంతోషకరమని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. శనివారం పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్టోబర్ మాసంలో రికవరీ ఆయన 30 ఫోన్లను శనివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, రికవరీ ఆయన ఫోన్లు విలువ సుమారు 5.05 లక్షలు ఉంటుందన్నారు. ఠాణా పరిధిలో ఇప్పటి వరకు 381 ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు తెలిపారు. ఫోన్లు రికవరీ అవడం చాలా సంతోషకరమని చెప్పారు.



ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ జార్జ్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, పోలీసు కానిస్టేబుళ్లు నానుసింగ్, బస్వరాజు, హాఫీజ్, తదితరులున్నారు.

# మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు ఏడుపాయల క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఆయన జన్మదినం పురస్కరించుకొని పాపన్నపేట మండల నాయకులు అమ్మవారి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాజగోపురం వద్ద కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రమైన పాపన్నపేటలో నేతాజీ చౌరస్తాలో పలు గ్రామాల



నాయకులతో కలిసి మండల నాయకులు కేక్ కట్ చేశారు. ఆకుల శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సందీప్, సత్య నారాయణ, కుమ్మరి విటల్, గౌస్, నరేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి




**ప్రజాపక్షం, తొర్రూరు :** విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నర్సయ్య అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రోఫ్ పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ వంగాల గోపాల్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా తొర్రూరు బస్టాండ్‌లో షుగర్, బీపీ పరీక్షలను నిర్వహించి బస్టాండ్ సెంటర్ ఆవరణలో పేద వృద్ధురాలికి చీరెల పంపిణీ, మండలంలోని గుర్తూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు, స్కూల్ బ్యాగులు, హనుమకొండలోని సహృదయ ఓల్డేజ్ హోమ్‌కు బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామనర్సయ్య మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి కోసం లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు చేపడుతూనే ఉంటుందన్నారు. విద్యార్థులతో పాటు పలు రంగాల వారికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ దామెర సరేశ్, పీఆర్సీ తమ్మెర విశ్వేశ్వర్‌రావు, పీజెడ్సీ సతీశ్‌రెడ్డి, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రోహిత్‌రావు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/రామాయంపేట:** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు శనివారం రామాయంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు పార్టీ నాయకులతో కలిసి ఎర్రం విఠల్ ఫంక్షన్ హాల్లో కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు.విద్యార్థులకు మండల పార్టీ నాయకుడు బండారి మహేందర్‌రెడ్డి ప్లేట్లు, కుమార్ సాగర్ పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అద్యక్షులు ఆంజనేయులు, చౌదరి సుప్రబాత్‌రావు, రమేష్‌రెడ్డి, సరాపు యాదగిరి, గజవాడ నాగరాజు, దేమె యాదగిరి, ఎనిశెట్టి అశోక్‌గుప్తా, పోచమ్మల అశ్విని, జొన్నల బాలు, నాగులు, సుంకోజు దామోదర్, చిలుక స్వామి, దాకి స్వామి, చింతల స్వామి, తొంట వాలి యాదగిరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ పోలీసు స్టేషన్ తనిఖీ

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్



**ప్రజాపక్షం/మునిపల్లి :** వార్షిక తనిఖీలలో బాగంగా శనివారం నాడు రాయికోడ్ పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ సందర్శించారు. రాయికోడ్ పోలీసుల గౌరవందనం స్వీకరించి డిఎస్పీ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు .అనంతరం స్టేషణ్ పరిసరాల శుభ్రత సిబ్బంది కిట్ ఆర్టికల్స్ సీజ్ చేసిన క్రైమ్ వెహికల్స్‌ను తనిఖీ చేస్తూ తగు సూచనలు చేసారు. స్టేషన్ రికార్డు లను తనిఖీ చేస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇన్వెస్టిగేషన్ లో సందేహాలుంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్ ఓ కు సూచించారు. నేరాలు జరిగిన ప్రాంతాలను స్టేషన్ పార్ట్ 2మ్యాప్ లో నమోదు చేయాలని ఆస్థి సంబందిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను క్రైమ్ హాబ్ స్పాట్స్ గా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలన్నారు. స్టేషన్ పరిధిలో గల కేడి ,సస్పెక్ట్ ,రౌడీ షీటర్, లను చెక్ చేస్తూ వార కదలికలపై నిఘా ఉంచి తరుచూ తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ నిషేదిత గంజాయి,సాగు రవాణా ప్రభ్తుత్వ పంపిణి బియ్యం, (పిడిఎస్ రైస్) అక్రమ రవాణా జరగకుండా ముమ్మర వాహనాల తనిఖీ నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారి ఆయా గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ముందస్తూ సమాచారాన్ని అసాంఘిక కార్యకలాలపై నిఘా ఉంచాలన్నారు సైబర్‌నేరాల అదుపునకు విద్యాసంస్థలలో పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. డైల్ 100 కాల్స్ కు బ్యూ్లా కోల్డ్స్ పెట్రో కార్ సిబ్బంది త్వరితగతిన స్పందించి నేరాస్థలానిక చేరుకోవాలని త్వరగా ఘటన స్థలానికి చేరుకోవడం వలన నేరం తీవ్రతను తగ్గించడాని అవకాశం ఉంటుందని అన్నారు. సిసి కెమెరాల ప్రాధానత్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛందంగా సిసి కెమెరాల ఏర్పాటు చేసుకుననే విధంగా కృషి చేయాలని ఎస్.హచ్,ఓ సూచించారు. పనితీరు బాగుందని ఎస్ హెచ్ ఓ చైతన్య కిరణ్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ వార్షిక తనిఖీలలో బాగంగా ఎస్పీ వెంబడి జహీరాబాద్ డియస్పీ సైదా నాయక్, ఇన్స్పెక్టర్ హన్మంతు లు ఉన్నారు.

## మోంథా తుఫాన్ తో నష్ట పోయిన రైతులను వెంటనే అదుకోవాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** మోంథా తుఫాన్‌లో నియోజకవర్గంలో నష్ట పొయిన రైతాంగ్నా యుద్ధప్రాతిపాధిక అదుకొవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగొపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం అయన హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన విలుకరుల సమవేశంలో మాట్లాడుతూతాత మోంథా తుఫాన్‌తో నష్ట పొయిన రైతుల పంటనష్ట పరిహారం వెంటనే అంచన వేసి రైతులకు అందించాలని అలాగే రోడ్లు ,వంతెనలు బ్రిడ్జిలు కులీ పోయిన వాటిని వెంటనే నిర్మించాలని అయన డిమాండ్ చేశారు. గత రెండు ఏళ్లుగా అకాల వర్షలతో రైతులు నష్ట పొతున్న ఇంత వరకు నష్ట పరిహారం ఇద్వలేదని అరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎంత సహయం చేస్తారని రైతులకు తెలుపాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థినీలకు మంచి నీటి కోసం నూతన బోర్ మెటర్




**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు శనివారం బుదేరా మహిళా డిగ్రీ కాలేజీలో మంచి నీటి సౌకర్యం కొరకు బోరు వేయించడం , మండలంలో మంత్రి వర్యులు విద్య,వైద్యానికి అధికా ప్రాదాన్యత ఇస్తున్నట్లు ఎఎంసి చైర్మన్ మంతూర్ సుదాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,కళాశాల ప్రిన్సిఫల్, మాజీ ఎంపిటీసీ సీనియర్ నాయకులు రహీమ్ సంగమేశ్వర్ ,యాదయ్య, సరేష్ బుదేరా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి విద్యాలయానికి స్థలం విరాళం

### బీజేపి రాష్ట్ర నాయకుడు రఘువీరా రెడ్డి

**ప్రజాపక్షం/ హత్నూర :** హత్నూర మండలం దేవులపల్లి గ్రామానికి చెందిన బిజేపి రాష్ట్ర నాయకులు శనివారం శ్రీ సరస్వతి (విద్యా పీఠం ట్రస్టు )కి రెండు ఎకరాల ఏడు గుంటల(2.07గుంటల) భూమిని విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి విద్యాలయానికి స్థలం విరాళంగా ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యాలయం ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మంది విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. విద్యాపీఠం రాష్ట్ర సంఘటన కార్యదర్శి పథకమురి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి వెంకట లక్ష్మి ఆర్.ఎస్,ఎస్ జిల్లా కార్య వాహక కొప్పుల రవి, బీజేపి నాయకులు బిట్ల మహేష్, కుమ్మరి రాజేష్ ,వరుణ్, శ్రీకాంత్, శ్రీశైలం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వం భూ భారతి GOVERNMENT OF TELANGANA BHU BHARATI

GIFT DEED
( GIFT IN F/O OTHERS )

his GIFT DEED is made and executed on this day the 31 October 2025 by :
Sri/Smt./Kumari RAMREDDYGARI RAGHUVEER REDDY, S/O RAMREDDYGARI NARASIMHA REDD ged about 54 years, Occ: Business, R/o. H NO 6-95, DEVULAPALLY, Devalpalle, Hathnoor, Sangared Telangana, 502296.
Hereinafter called the "DONOR" which term shall mean and include all his heirs, legal representativ executors, administrators and assignees etc.)

N FAVOUR OF

Sri/Smt./Kumari SRI SARASWATHI VIDYA PEETHAM (CIN/ Firm/ Society/Trust No. - 928/19 Represented by ANAGHA VENKATA LAKSHMI, aged about 52 years, Residing at H NO 6-3-597/A VENKATARAMANA COLONY,KHAIRTHABAD, Hyderabad, Telangana, 500004
(Hereinafter called the "DONEE - Authorized Person" which term shall mean and include all his heirs, l representatives, executors, administrators and assignees etc.)

WHEREAS the Donor herein is the absolute owner and possessor of Agriculture Land bearing Survey 311ఇ1/1, admeasuring 2.0700 Ac.Gts ,at Kasal Village, Hathnoor Mandal, Sangareddy which has b acquired through pattadar pass book-cum-title deed Number T09040120048.

WHEREAS the Donee - Authorized Person is the - of the Donor. The Donor in lieu of natural love affection towards the Donee - Authorized Person & the Donor has desired to Gift the said property to Donee - Authorized Person free of cost, and the Donee - Authorized Person herein has accepted the sam

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### మాదక ద్రవ్యాల అక్రమరవాణాపై కఠిన చర్యలు

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )చంద్రశేఖర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మార్గదర్శకత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఎమ్మెన్నార్ వైద్య కళాశాలలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల్లో యాంటి డ్రగ్ కమీటీలను ఏర్పాటు చేసి అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. సంగారెడ్డిని మాదక ద్రవ్య రహిత జిల్లాగా మలచడం లక్ష్యమని స్పష్టం చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మహిళా శిశు దివ్యాంగుల , వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం ,అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించనట్లు జిల్లా సంక్షేమాదికారి కె లలితా కుమారి తెలిపారు. యువతకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు మిషన్ పరివర్తన కార్యక్రమం ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాదక ద్రవ్యాలను సేవిస్తున్న ,విక్రయిస్తున్న వారి వివరాలను హెల్ప్ లైన్ 14446 కు తెలియజేయాలని సూచించారు. అనంతరం నషా ముక్త్ భారత్‌కు సంబందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాటక కళా ప్రదర్శన ద్వార మత్తు పదార్థా వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు మెట్టు కుమార్ యాదవ్ పరామర్శ

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** మాజీ మంత్రి వర్యులు ,సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణరావు ఇటీవల స్వర్గస్తులైనందున శనివారం రోజు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ హైదరాబాద్‌లోని హరీష్‌రావు గృహానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటం వద్ద శ్రద్దాంజలి ఘటించి హరీష్‌రావుతో కాసేపు మాట్లాడి పితృవియోగంలో ఉన్న ఆయనకు దైర్యం చెప్పారు.



## సంక్షేమ పథకాలు అందేవిధంగా ప్రతినిత్యం కృషి

### -కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర మురళీగౌడ్



**ప్రజాపక్షం/శివ్వంపేట :** సంక్షేమ పథకాలు అందేవిధంగా ప్రతి నిత్యం కృషి చేస్తానని రాష్ట్ర వైద్య అరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సహాయ సహకరాలతో ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహాయ సహకారాలను తప్పకుండా అందిస్తామని పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర మురళీగౌడ్, బొమ్మిరాల శంకర్, పెద్దపులి సతీశ్, పిల్లి మధు అన్నారు. మంత్రి సహకారంతో ప్రభుత్వం పిల్లుట్ల గ్రామానికి చెందిన సంద్ర రాణమ్మకు మంజూరు అయిన రూ. 58వేల500ల చెక్కును గ్రామకమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాసంపల్లి నర్సింలుగౌడ్‌తో కలసి లబ్దిదారులకు అందజేశారు. ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థికంగా సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రతినిత్యం కృషి చేస్తున్నామని చెక్కును మంజూరు చేయించిన మంత్రి దామోదర రాజనర్సింహా, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, పులిమామిడి నవీన్‌గుప్తాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాలడుగు వెంకటేశ్, పిల్లి శ్రీనివాస్, తలారి హనుమంతు, చిత్రల బాలరాజు, మంగలి శ్రీనివాస్, కానుకుంట కృష్ణ, రవి, రాము ఉన్నారు.

## కెడిక తారవ్వ వద్ల డబ్బులు జమ

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** మంగళవారం మోంథా తుఫాన్ ప్రభావంతోహుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు అమ్మకానికి తెచ్చని పోతారం గ్రామానికి చెందిన కెడిక తారవ్వ 5 ఎకరాల వ్యవసాయం పంట 10 ట్రాక్టర్ల వరి ధాన్యం మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంలో పూర్తిగా కొట్టుకు పోగా బుధవారం జిల్లా కలెక్టర్ హైమవతి, తెలంగాణ రవాణ బి సి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్కెట్ సందర్శించారు . ఈ సందర్భగా మహిళరైతు కెడిక తార వారి కాళ్లపై పడి కన్నీటి పర్యాంతమైయంది. మంత్రి వెంటనే స్పందించి మార్కెట్‌లో ఉన్న తడి , పోడి ధాన్యంను వెంటనే కాంట వేసి రైతులను అదుకొవాలని అదేశించారు. అలాగే అకాల వర్షంతో నష్టపోయిన పంటలను అంచన వేసి వివరాలను అన్ని శాఖ ల సమన్వయంతో పూర్తి వివరాలను నమోదు చేయాలని అదేశించారు. అలాగే కెడిక తారవ్వకు చెందిన కొట్టుకు పాయిన 267 బస్తాలు , 106 క్వింటాళ్ల 80 కిలోల ధాన్యంతో సహ మొత్తం లెక్కపెట్టి 2 లక్షల 55వేల 145 రూపాయలను అమె ఖాతలో జమచేశారు.

## కెడిక తారవ్వకు కేంద్ర మంత్రి రూ.50 వేల అర్థిక సహయం అందజేత

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** గత మంగళవారం మోంథా తుఫాన్ ప్రభావంతో సాయంత్రం కురిసిన భారీ వర్షనికి హుస్నాబాద్ మార్కెట్‌లో అమ్మకానిక తెచ్చిన పోతారం గ్రామానికి చెందిన కెడిక తారవ్వ కు చెందిన 5 ఎకరాల వరి 10 ట్రాక్టర్లు వరిధాన్యం వరదలో కోట్టుకు పోవడం జరిగింది. దానితో మహిళ రైతు తారవ్వ అవేదన చెంది వచ్చిన అధికారులను, మంత్రి కాళ్లు పై పడి రోదిస్తున్న విడియోను సోషల్ మిడియా ద్వారా హుస్నాబాద్ బిజెపి నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందిన మంత్రి సంజయ్ తారవ్వకు పోను చేసి దైర్యం చెప్పి అమెతో కొద్దిసేపు మాట్లాడి భరోస కల్పించారు. ఇప్పుడు 50 వేల పంపుచున్నారు, నేను 17వ తేదిన వస్తున్న భాధపడవద్దని దైర్యం చెప్పారు. వెంటనే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ద్వారా మహిళ రైతు స్వగ్రామం పోతారంలో తారవ్వకు 50 వేలు నగదు పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ నాయకురాలు లక్కిరెడ్డి తిరుమలరెడ్డి, మండల అధ్యక్షుడు భూక్యసంపత్ నాయక్, రామంచ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటీసి కుంట మల్లయ్య, రాజెంద్రప్రసాద్, విద్యాసాగర్, బొల్లి శ్రీనివాస్, తో పాటు బిజెపి నాయకులు పాల్గోన్నారు.

# ఐడిఒసిలో కలెక్టర్, సిపిలతో ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ భేటీ

### బాధిత కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ





**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్ర షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, సీపీ సాయిచైతన్య ఇతర అధికారులతో భేటీ అయ్యారు. పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమశాఖల అధికారులు, కులసంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఐడీఓసీకి చేరుకున్న కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అం తకుముందు ఆయన బాధిత సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌కుమార్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమోద్‌కుమార్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. విది నిర్వహణ సందర్భంగా కానిస్టేబుల్ హత్యకు గురి కావటం ఎంతో బాధ కలిగించిందని బాధిత కుటుంబానికి కమీషన్ అండగా నిలుస్తుందని పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు. చైర్మన్ వెంట ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ, అభివృద్ధి శాఖల అధికారులుకుల సంఘాల నాయకులు ఉన్నారు.



## సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయం, ఉప్లూర్, ఏర్గట్లలో శనివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. గత మూడు సంవత్సరాలుగా ఆలయాల్లో హనుమాన్ చాలీసా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రమణయ్య, రాజశేఖర్, రామస్వామి, రమేష్, నరేందర్, ప్రవీన్, శ్రీనవాస్, భక్తులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు పదివేల వితరణ



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండలంలోని అమీర్‌నగర్ పాఠశాలకు గ్రామానికి చెందిన తోట మహేష్ తన కుమారుడు అద్వైత్ పుట్టిన రోజు సందర్భంగా పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు. తోట మహేష్ బషీరాబాద్ స్కూల్‌లో ఎస్‌జిటి టీచర్‌గా పని చేస్తున్నారు. పదివేల రూపాయలు విరాళం ఇచ్చినందుకు వారికి పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జోనల్‌స్థాయి క్రీడాకారుల ఎంపిక



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం జోనల్‌స్థాయి అండర్ 14, 17 బాలబాలికల వాలీబాల్, కబడ్డీ జట్లను ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో జోనల్ కన్వీనర్ సాయన్న, సెక్రటరీ నాగభూషణం, మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి మండలాలకు చెందిన వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు ఆనంద్, శ్యామ్, నగేష్, మాధురి, గోపాల్, జ్యోతి, రమేష్ గౌడ్, బాలు, సంజీవ్, విఠల్, సుమన్ పాల్గొన్నారు.

## ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** మనిషి సంఘజీవి అని, సగటు మనిషి సమస్యల విష వలయంలో చిక్కు కోరాదని, ప్రస్తుత తరుణంలో సమస్యలను రాజీమార్గంతో పరిష్కరించుకోవడం ఉత్తమమని ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్‌లను నిర్వహిస్తున్నట్టు నిజామాబాద్ ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి అన్నారు. శనివారం కోర్టు సముదాయంలోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో నిజామాబాద్ పోలీసు కమిషనర్‌తో కలిసి నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్‌ను కోర్టు ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్టు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల విస్తృత ప్రయోజనాలకు పెద్దపీట వేస్తు నవంబర్ 15న నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో రాజీపడదగిన 1328 క్రిమినల్ కేసులను గుర్తించామని, వాటిని ఆర్మూర్, బోధన్ కోర్టు ప్రాంగణాలతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక లోక్ అదాలత్ లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ స్పెషల్ లోక్ అదాలత్‌కు పోలీసుశాఖ సంపూర్ణ మద్దతు నిస్తు, విజయవంతానికికృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా న్యాయ సేవ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా న్యాయవాదులను, న్యాయమూర్తులను, పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటు న్యాయ వివాదాలను న్యాయార్థుల అభీష్టం మేరకు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## మొంథా తుఫాన్ బాధితులకు తక్షణ న్యాయం

### రైతు సంఘాల నాయకుల డిమాండ్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** 20శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎకరానికి 50వేల నష్ట పరిహారం ఇవ్వాలని మొంథా తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఏఐయూకేఎస్ రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న, గుమ్ముల గంగాధర్, అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం పార్వతి రాజేశ్వర్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్‌లైన్ రెంజల్ మండల కార్యదర్శి షేక్ నసీర్ తదితరులు రెంజల్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని 20శాతం తేమ ఉన్నప్పటికీ వెంటనే కొనుగోలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. 33శాతం కంటే ఎక్కువ నష్టపోయిన అన్ని పంటలకు ఎకరానికి రూ. 50వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి ప్రకటించిన రూ. 10వేలు సరిపోదని వారు అభిప్రాయపడ్డారు. రెంజల్ మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సెప్టెంబర్ మొదటి వారంలో వరి, సోయా పంటలు నీటమునిగి తీవ్రంగా నష్టపోయాయని, వందలాది ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని నాయకులు తెలిపారు. భారీ వర్షాలకు గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో కందకుర్తి, నీలా, పేపర్ మిల్, బోర్గం, తాడ్ బిలోలి గ్రామాల్లో వరి సోయా, పత్తి పంటలు వందలాది ఎకరాల్లో పూర్తిగా నీటమునిగి నాశనమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలు కష్టపడ్డ రైతాంగం ఇప్పుడు కుడితిలో పడ్డ ఎలుకలా మారిందని, తక్షణమే ప్రభుత్వ ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒడ్డెన్న, సిద్ధా పోశెట్టి, ఎల్.గంగాధర్, జబ్బర్, తరుణ్, నాగొల్ల లక్ష్మణ్‌తో పాటు పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల మనసు గెలిచిన ఆదర్శ ఉద్యోగి షేక్ షబ్బీర్



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా 32 ఏళ్ల పాటు అంకిత భావంతో సేవలందించిన షేక్ షబ్బీర్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవం అక్టోబర్ 31న పట్టణ శివారులోని ప్లాజా గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ తహసీల్దార్ నడిమెట్ల సత్యనారాయణ సభాధ్యత వహించగా సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, సిఐ సత్యనారాయణ విశిష్ట అతిథులుగా ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ వినోద్, డిప్యూటీ తహసీల్దార్ సుజాత, రిటైర్డ్ తహసీల్దార్ గోపు మోహన్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. నందిపేట్, మాక్లూర్, నవీపేట్, మోర్తాడ్, ఆర్మూర్ మండలాల్లో విధులు నిర్వహిస్తూ ప్రజాసేవలో ప్రతిభ చూపిన షేక్ షబ్బీర్‌ను ఘనంగా సత్కరించిన సందర్భంగా ఇతని సేవలను ప్రసంగకులు హృదయపూర్వకంగా కొనియాడారు. సబ్‌కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలతో సర్టిఫికెట్ల ఆధారంగా పని చయడం చాలా సవాలుతో కూడినది కానీ షబ్బీర్ 32 సంవత్సరాల పాటు ఎలాంటి రిమార్కులు లేకుండా ప్రజల మనసు గెలుచుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు జిందం నరహరి, సదానందం సమన్వయకర్తలుగా వ్యవహరించారు. వన్నెల్(కె)తో పాటు పరిసర గ్రామాల ప్రజలు లబ్ధిదారులు మైనార్టీ సోదరులు మున్సిపల్ కౌన్సిలర్లు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది బంధుమిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

## పాడి రైతులు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

### పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రోహిత్ రెడ్డి



**ప్రజాపక్షం/మోర్తాడ్:** పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మోర్తాడ్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో శనివారం రోజు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా 113పశువులకు ఉచిత గాలి కుంటు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రోహిత్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి, పాడి రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న గాలికుంటు వ్యాధి ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజ్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది తసీమ్, ఎల్‌ఎస్‌ఏ ప్రభాకర్, ప్రభాస్, గ్రామస్తులు సాగర్, గంజల నవీన్, పోతు గంటి సంతోష్, బబ్బురు ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని నిర్మూలిద్దాం గంజాయి లేని రాష్ట్రాన్ని నిర్మిద్దాం



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** పెర్కిట్ చౌరస్తాలో గంజాయిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాలు వరకు పల్లెల నుండి పట్టణాల వరకు గల్లీలన్ని గంజాయి మత్తుతో గుప్పుమంటున్నాయి. చేతికొచ్చిన పిల్లలంతా మత్తులో మునిగి తేలుతున్నారు. ఎదిగిన బిడ్డలు మత్తులో ఎదురు తిరుగుతున్నారు. తల్లిదండ్రుల ఆశలను ఆడిఆశల చేస్తున్నారు. తల్లి చెల్లి పిల్లలపై వావి వరుసలు లేకుండా దాడులు చేస్తున్నారు. కొందరు బడాబాబులు, యువతను గంజాయికి బానిసలను చేసి దోపిడీకి దుర్మార్గాలకు వాడుకుంటున్నారు. గంజాయి లేని గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రజానాట్య మండలి బృందం మీ ముందుకు వచ్చిందన్నారు. మాదకద్రవ్యాలు కుటుంబాలను చిన్నభిన్నం చేస్తాయి. ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ అన్నారు. అనంతరం సత్యశోధక సమాజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ దేశం యువతరంపై ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో రాకేష్, నరేష్, సభ్యులు రాంచందర్, రాంప్రసాద్, సాయి, చరణ్ పాల్గొన్నారు.

## పాఠశాల అదనపు తరగతి గదిని ప్రారంభించిన ఎంపీడీఓ



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని ముచ్కూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను గతంలో క్షేత్రస్థాయిలో సందర్శించగా అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదని పూర్తి చేయుటకు పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించగా అట్టి తరగతి గది పూర్తి అగుటకు కావల్సిన రూ.1.25 లక్షల మండల పరిషత్ నిధులు మంజూరు చేసి అట్టి తరగతి గది నిర్మాణం ఈరోజు పూర్తయిన సందర్భంగాఅదనపు తరగతి గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దేవేందర్, ఎంఈఓ స్వామి, విక్రమ్, హెచ్‌ఎంలు శ్రీదేవి, హారిక, సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.